విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5 శ్రీ సత్యసాయి
గురువారం 24 జూలై 2025

# సిమెంట్ రోడ్లను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

- ఆత్మకూరులో పరిటాల సునీతమ్మకు అపూర్వ స్వాగతం
- 30 లక్షల వ్యయంతో భగత్ సింగ్ కాలనీ నందు సిసి రోడ్డు ప్రారంభోత్సవం
- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ అధికారులు, నాయకులు
- బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే





ఆత్మకూరు, జూలై 23 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలో ని బుధవారం రోజు రాష్ట్ర కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీ నందు సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవానికి రాష్ట్ర మాజీ మంత్రి, రాప్తాడు నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ముఖ్య అతిథులుగా హాజరు కావడంతో ఆమెకు మండల కేంద్రంలోని మహిళలు, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు పూలమాలలతో శాలువాలు కప్పి పెద్ద ఎత్తున అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీ నందు సిమెంట్ రోడ్డు ను ప్రారంభోత్సవం చేశారు.ఎన్నో ఏళ్లుగా కాలనీ నందు రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా కాలనీ నందు ఇటీవల 30 లక్షల రూపాయలను ప్రభుత్వ నిధులను వెచ్చించి సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి పని పూర్తి చేసారు.దాంతో ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న ప్రజల కళ నెరవేయడంతో ప్రజల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి రాగానే పేద ప్రజల సంక్షేమమే, అభివృద్దే లక్ష్యంగా పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా సిసి రోడ్లను మరియు రైతుల కోసం గోకులం షెడ్లను , రైతులకు పండ్ల తోటలు పెంపకం అదేవిధంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మండల వ్యాప్తంగా దాదాపుగా 2 కోట్ల 50 లక్షలు పైగా ప్రభుత్వ పథకాలతో ప్రజలకు సంక్షేమన అందించడం జరిగిందని "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఇల్లు ఇల్లు తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేసిన మంచిని చేయబోయే మంచిని గురించి ప్రజలకు వివరించడం జరిగింది. అదేవిధంగా మండల కేంద్రంలోని ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా వైద్యం చేయించుకోనే ఆర్థిక స్తోమత లేని 20 మంది నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెప్పిన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల



తహశీల్దారు లక్ష్మీ నాయక్, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు లక్ష్మీదేవి, ఇంచార్జ్ ఎంపీడీవో విజయలక్ష్మి, వారి సిబ్బంది. ఏపిఎం పద్మావతి, ఆత్మకూరు మండల తెదేపా ఇంచార్జ్ ధర్మవరపు బాలాజీ, ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాల నాయక్, ఎంపీటీసీ పారిజాతం, సింగల్ విండో డైరెక్టర్ వడ్డిపల్లి కృష్ణమోహన్, మండల మాజీ కన్వీనర్ సూరి, వెంకటరమణ, బండి పరుశురామ్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆనంద్, రవీంద్రారెడ్డి, పి.కొత్తపల్లి ఉమాపతి,దొడ్డే కొట్టాల రవికుమార్, పి. కొత్తపల్లి డీలర్ చంద్రశేఖర్, పి. సిద్ధరాంపురం పురుషోత్తం, తెదేపా పార్టీ అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నాణ్యమైన మద్యం అంటూ రూ.99కే నాసిరకం మద్యం తెచ్చిన ఘనత చంద్రబాబుదే

అనంతపురం, జూలై 23 (అనంత ప్రభ)

అనంతపురం దేశంలో ఏ రాజకీయ నాయకుడు చెప్పని విధంగా నాణ్యమైన మద్యం ఇస్తామంటూ హామీ ఇచ్చి రూ.99కే నాసిరకం మద్యం తెచ్చిన ఘనత చంద్రబాబునాయుడు కు మాత్రమే దక్కుతుందని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం మైనార్టీ నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ ,రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాగజ్ ఘర్ రిజ్వాన్,మహిళా నాయకురాలు కమార్ తాజ్ లతో కలసి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి తిలోదకాలు ఇచ్చి కూటమి నేతలు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైసీపీ శ్రేణులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు రెడ్ బుక్ లో పేర్లు రాసుకుని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దగ్గరగా ఉన్న వారిపై అక్రమ కేసులు పెడుతూ వేధిస్తున్నారని విమర్శించారు.ఎలాంటి అవినీతి మచ్చలేని 3 సార్లు ఎంపీగా వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ గా కొనసాగుతున్న మిథున్ రెడ్డిపై ఆధారాలు లేకున్నా అక్రమ కేసు పెట్టారన్నారు.లిక్కర్ స్కామ్ పేరిట అనేక మంది నాయకులపై కేసులు పెడుతున్నారని,వాస్తవానికి నాడు వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందా నేడు కూటమి ప్రభుత్వంలో లిక్కర్ స్కామ్ జరుగుతోందా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆధీనంలోనే మద్యం షాప్ లు నిర్వహించారని అలాంటప్పుడు స్కామ్ కు ఆస్కారం ఎక్కడ ఉందన్నారు.నేడు కూటమి నేతలే మద్యం షాప్ లు నడుపుతూ,ఇరువై నాలుగు గం. లు మద్యం అమ్మకాలు చేస్తూ,ఎంఆర్ పి కంటే అధిక ధరలకు అమ్ముతూ,విచ్చలవిడిగా బెల్ట్ షాప్ ల పేరిట దోచుకుంటు స్కామ్ లకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఎంపీ మిథున్ రెడ్డిని ఇబ్బంది పెట్టాలనే కేసు పెట్టారని,జైలులో సౌకర్యాలు కల్పించాలని హైకోర్టు ఆదేశించినా అమలు చేయడం లేదని విమర్శించారు.కూటమి నేతలు



ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వైసీపీ శ్రేణులు బయపడరని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంటే నడుస్తారని ఆయన స్పష్టం చేశారు.

మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ వైసీపీ ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కూటమి ప్రభుత్వం ఆడుతున్న నటకమే ఈ అక్రమ అరెస్టులు అని విమర్శించారు.లేని మద్యం కుంభకోణం కట్టుకథ అల్లి అందరినీ అరెస్ట్ చేసుకుంటూ పోతున్నారన్నారు.ఎల్లో మీడియా చంద్రబాబు దర్శకత్వంలో జరుగుతున్న అరెస్ట్ లేనని విమర్శించారు.

రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాగజ్ ఘర్ రిజ్వాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులు ఎత్తేసే పరిస్థితి ఏర్పడటంతో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారని విమర్శించారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏకెఎస్ ఫయాజ్,కార్పొరేటర్లు రహంతుల్లా, ఇషాక్,అభూ సాలెహా,కో అప్షన్ సభ్యులు షంషుద్దీన్ ,ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుస్సేన్ పీరా,నాయకులు ఏ1రఫీ,దాదా ఖలీందర్ ,గుల్జార్ పేట దాదు,జావిద్,రియాజ్ ,మహబూబ్ బాషా ,ఆదామ్,అబ్బాస్,నిజాం,ఆసిఫ్,హుస్సేన్ పీరా,తబ్రేజ్,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ 3సెంట్ల ఇళ్ల స్థలం ఇస్తాం

అనంతపురం, జూలై 23 (అనంత ప్రభ)

గ్రామీణ ప్రాంతాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ 3సెంట్ల ఇళ్ల స్థలం ఇళ్ల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణాల్లో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమవేశంలో పరిటాల శ్రీరామ్, ఆర్డీఓ కేశవనాయుడు, హౌసింగ్ పీడీ, డీఈ, ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల ఎంపీడీఓలతో, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్ ఎంత వరకు వచ్చింది.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన%- % బి.ఎల్.సి. హౌసింగ్ కార్యక్రమం వంటి వాటిపై ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. ఎన్టీఆర్ హౌసింగ్ 2016 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్ లో సర్వే గురించి కూడా తెలుసుకున్నారు. 2021 నుంచి 2024 వరకు మంజూరైన ఇళ్లలో ఇప్పటి వరకు ఎన్ని పూర్తయ్యాయి.. ప్రస్తుతం నిర్మాణ దశలో ఏవైనా ఉన్నాయా, అసలు ఇళ్ల పట్టాలు తీసుకుని పొజిషన్ లో లేని వారి వివరాలు పూర్తి స్థాయిలో ఉండాలన్నారు.



గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు ఇచ్చినా స్వాధీనంలో లేని వాటిని తిరిగి తీసుకోవాలన్నారు. అసలు కొంత మందికి ఎక్కడ పట్టాలు ఇచ్చారో కూడా చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి వివరాలను సేకరించాలని సూచించారు. ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన జీఓ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి3సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్నాయి.. లేదా ప్రైవేటు స్థలాల్లో తీసుకునేందుకు ఎక్కడ వీలుందన్నది పరిశీలించాలన్నారు. ఇళ్లు లేని ప్రతి ఒక్కరి వివరాలు తెలుసుకుని.. వారికి పట్టాలు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గత ప్రభుత్వంలోగా వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండకుండా రెవెన్యూ, హౌసింగ్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## శింగనమల లో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి.

శింగనమల, జూలై 23 (అనంత ప్రభ)

రాష్ట్రంలోని విద్యా రంగంలో ఉన్నవంటి సమస్యలు పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాటానికి శ్రీకారం చుట్టడం ప్రణాళిక సిద్ధం చేసి పోరాటం నిర్వహించాలని ఈ జిల్లా ప్లీనరీ సమావేశం సింగనమల మండల కేంద్రంలో ఆగస్టు 04,05 తేదీల్లో నిర్వహించడం జరుగుతుంది. కేంద్రంలో మూడవసారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్య వ్యవస్థ పూర్తిగా నాశనం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో దేశవ్యాప్తంగా విద్యను కాషాయకరణ ప్రైవేటీకరణ చేయడంలో ప్రయత్నం భాగంగా ఇప్పటికై దేశం ఉన్నవంటి అన్ని సెంట్రల్ యూనివర్సిటీ ఆర్ఎస్ఎస్ వాదనలను ప్రొఫెసర్స్ గా నియమకాలు చేస్తున్నారు.ఇది సరైన విధానం కాదు అదే విధంగా ప్రైవేటీకరణ చేయడంలో బిజెపి ముందు భాగంలో ఉంటుంది అందులో ప్రధానంగా రాష్ట్ర విద్య రంగం కు కేటాయించవలసిన బడ్జెట్ కేటాయించకపోవడం రాష్ట్ర ఉమ్మడి జాబితా ఉన్న విద్య హక్కులను కేంద్రంలో బిజెపి కలరాస్తుంది అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఉన్న విద్యకు సంబంధించి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ 6400 కోట్లు రూపాయలు పెండింగ్ ఉన్నా వాటి గురించి రాష్ట్ర ప్రభుత్వం తమకు ఏమాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తికావస్తున్న ఇప్పటివరకు డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభించకపోవడం చాలా దౌర్భాగ్యం డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభించాలని ఆఫ్లైన్ విధానంలోనే కొనసాగించాలి మేజర్ మైనర్ విధానాలను రద్దు చేయాలని ఇంటెన్షిప్ విధానాన్ని పూర్తిగా ప్రభుత్వ ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పీడీ పోస్టులు భర్తీ చేయాలి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయం పాత పద్ధతిలోనే కొనసాగించాలి ఏయిడెడ్ జూనియర్ కళాశాలలో




మధ్యాహ్నా భోజన పథకాన్ని ప్రారంభించాలి పాఠ్యపుస్తకాలు అందజేయాలి. అదేవిధంగా పేద మధ్య తరగతి విద్యార్థులు విద్య అభ్యసిస్తున్న సంక్షేమ హాస్టల్లో దాదాపు మెస్ కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయలేదు ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు నెలకు 3000 రూపాయలు పెంచాలి. అదేవిధంగా ఇప్పటి యూనివర్సిటీలో అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్న వంటి గురించి రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడటం లేదు ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి. ఈ సమస్యలను పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాటాలకు ప్రణాళిక సిద్ధం చేయడానికి ఈ ప్లీనరీ సమావేశం నిర్వహించడం జరుగుతుంది.ఈ ప్లీనరీ సమావేశాలు లో విద్యార్థులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని మనవి

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్, అమృత రాజ్, నందకిషోర్, చరణ్, భాస్కర్, బాబు, నవీన్, ప్రవీణ్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## హజరత్ హాజీపిరా సాహెబ్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని యాచకులకు వృద్ధులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ





తాడిపత్రి , జూలై 23 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో హజరత్.హాజీపిరా సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా సమాచార హక్కు ఉపాధ్యక్షుడు కోటిగంటి నబి రసూల్ పెద్ద కుమారుడు కోటేగంటి అమిర్ భాష 21వ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని యాచకులకు, నడవలేని వృద్ధులకు, సైదు మస్తాన్ వలి దర్గా, రైల్వే స్టేషన్, నంద్యాల రోడ్డు విశాల్ మార్ట్ ఎనక భాగంలో పూరి గుడిసెల్లో ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలకు,ఆర్టీసీ బస్టాండ్ ఎటు వెళ్లలేని నిరుపేద ప్రయాణికులకు భోజనాలు ఏర్పాటు చేశారు

ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పుట్టినరోజున స్నేహితులతో ఫంక్షన్ హాల్లో కేక్ కట్ చేయడం,బ్యానర్లు కట్టడం, విలాసవంతమైన రెస్టారెంట్లో పార్టీలు చేయడం కన్నా, ఎంతో కొంత మన దగ్గర ఉన్నదాంట్లోనే ఆపదలో ఉన్న వారికి సహాయం, ఆకలిగా ఉన్నవారికి అన్నం, దాహంగా ఉన్న వారికి నీరు, చికిత్స పొందుతున్న రోగులకు పాలు బ్రెడ్డు పండ్లు ఏదో ఒకటి వారికి అందజేస్తే ఎన్నో జన్మల పుణ్యం అని తెలియజేశారు


ఈ కార్యక్రమంలో ఫ్రెండ్ జ హి, ప్రవీణ్, హుస్సేన్ ,అజయ్ , డీకే హుస్సేన్ పీరా,మహబూబ్ బాషా, కడియాల పెద్ద హాజీ,సింగన మల్ల దస్తగిరి మెకానిక్, శ్రీనివాసపురం బాబయ్య, వి హుస్సేన్ పీరా (తాళ్లపొద్దుటూరు),అబ్దుల్ రజాక్ నూర్బాష ముస్లిం (దూదేకుల) సేవా సంఘం సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు

## పిన్నేపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు



యాడికి, జూలై 23 (అనంత ప్రభ)
యాడికి మండల పరిధిలోని పిన్నేపల్లి గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు గురించి తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని హరిజనవాడ కాలనీవాసులు బాబు గారి పాలన చాలా బాగుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, తాంద్ర విక్రమ్, సుధాకర్ నాయుడు, సూర్యనారాయణ, సుధాకర్ రెడ్డి, విశ్వేశ్వరరావు, లోకేష్ నాయుడు, చందు, వెంకటేష్, బాలు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మాస శివరాత్రి సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు



యాడికి, జూలై 23 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ భైరవ లింగేశ్వర స్వామి ఆలయం నందు బుధవారం మాస శివరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మాస శివరాత్రి రోజున శివునికి చేసే పూజల వల్ల భక్తుల కోరికలు నెరవేరుతాయని కష్టాలు తొలగిపోతాయని నమ్ముతారు. ఈ రోజున శివనామస్మరణ, శివ మంత్రాలు పటించడం వల్ల కూడా శుభ ఫలితాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ప్రత్యేక పూజాది కార్యక్రమాల అనంతరం భక్తులకు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

## పంచాయతీ నిధుల దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



యాడికి, జూలై 23 (అనంత ప్రభ)
యాడికి మేజర్ పంచాయతీలో చేయని పనులకు అక్రమ బిల్లులు చేయించుకున్న, చేయడానికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బుధవారం సిపిఐ నాయకులు ఎంపీడీవో వీర్రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాడికి మేజర్ పంచాయతీలో ఇటీవల పనులు చేయకుండా చేసినట్లు దొంగ బిల్లులు చూపించి నిధులు మంజూరు చేయించుకున్న నాయకులపై, బిల్లులు మంజూరుకి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వీర్రాజుకు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ సీనియర్ నాయకులు గరిడీ శివన్న, నబి రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు



యాడికి, జూలై 23 (అనంత ప్రభ)
యాడికి మండలము తూట్రాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి



యాడికి, జూలై 23 (అనంత ప్రభ)
నేడు శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్ నందు మరియు కోన రోడ్ నందు గల శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయాల్లో వేకువ జాముననే శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారని, అనంతరం 9 గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తాదులందరూ అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ వారు తెలిపారు

## శ్రీ వివేకానంద హై స్కూల్ సమీపంలోని కాలువ సమస్యను పరిష్కరించిన తిరంపురం నీలకంఠ



యాడికి, జూలై 23 (అనంత ప్రభ)
గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు యాడికి మండల కేంద్రములోని శ్రీ వివేకానంద హైస్కూల్ సమీపంలో ఉన్న కోన రోడ్డు నందు వర్షం నీటితో చిన్న కుంటలాగా ఏర్పడి నిల్వ ఉండగా అక్కడ పాఠశాలకు వెళ్ళు విద్యార్థులు, కాలనీవాసులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ మండల కన్వీనర్ తిరంపురం నీలకంఠ డిప్యూటీ ఎంపీడీవో శశికళ గారి దృష్టికి తీసుకెళ్లి పంచాయతీ సిబ్బందితో కాలువను శుభ్రం చేయించడం జరిగింది. కాలనీవాసులు ఇబ్బందులు పడకుండా రోడ్డు మీద నీళ్లు నిలువ లేకుండా చేయడానికి కృషిచేసిన నీలకంఠకు మరియు సమస్యను తెలియజేయగానే వెంటనే స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన డిప్యూటీ ఎంపీడీవో శశికళకు కాలనీవాసులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుండా నారాయణస్వామి, దడియాల ఆది, బొట్టు శేఖర్, పోలా రామాంజనేయులు, రహంతుల్లా పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరవీరుల జయంతి వేడుకలు



యాడికి, జూలై 23 (అనంత ప్రభ)
యాడికి మండలము రాయలచెరువు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరవీరులు బాలగంగాధర్ తిలక్ మరియు చంద్రశేఖర్ ఆజాద్ ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ శెట్టి మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్ నా స్వరాజ్యం నా జన్మ హక్కు దానిని సాధించుకుంటాను అను నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచి, ఎన్నో ఉద్యమాలలో పాల్గొని తన ప్రాణాలను అర్పించడం జరిగిందని, చంద్రశేఖర్ ఆజాద్ చిన్నప్పటి నుంచే దేశభక్తిని పెంపొందించుకొని చాలా ఉద్యమాల్లో పాల్గొని, బ్రిటిష్ వారికి తాను ప్రాణాలతో దొరకకూడదని తన తుపాకితో తానే కాల్చుకొని ప్రాణాలు అర్పించడం జరిగిందని తెలుపుతూ వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రామ్ నాథ్, సత్యనారాయణ, కులశేఖర్ నాయుడు, ఇస్మాయిల్, రవికుమార్ రెడ్డి, సూర్యనారాయణ, మురళీకృష్ణ, శేషానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టంపై అవగాహన నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి





కూడేరు, జూలై 23 (అనంత ప్రభ)
కూడేరు మండలం నందు మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో బుధవారం రోజున వ్యవసాయ శాఖ తరపున సమాచార హక్కు చట్టం పై మండల స్థాయి అవగాహన కార్యక్రమం రైతు సేవా కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ శుభాకర్ సమాచార హక్కు చట్టం- విధి విధానాలు, ఏ విధంగా చట్టాన్ని వినియోగించుకోవాలి, కాల పరిమితి, తదితర అంశాల మీద అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కూడేరు మరియు అంతరగంగా గ్రామాల్లోని వేరుశనగ పొలాలను సందర్శించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభాకర్, కూడేరు సర్పంచ్ శ్రీమతి లలితమ్మ, మండల ఏఈవోలు, రైతు సేవా కేంద్ర సిబ్బంది, గ్రామ ప్రజలు శ్రీధర్ నాయుడు, జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేశు, బొమ్మయ్య, భీమన్న, రాయమ్మల వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి సేవల కోసం పోస్ట్ కార్డుల ఉద్యమం ద్వారా కేంద్రానికి వినతి




కూడేరు, జూలై 23 (అనంత ప్రభ)
కూడేరు మండల వ్యాప్తంగా ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేసి ఆర్డిటి కొనసాగించాలంటూ విద్యార్థి విద్యార్థిలతో పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా కేంద్రానికి వినతిని అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కూడేరు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థి విద్యార్థినులతో పాటు అనంతపురంలోని సెయింట్ మేరీ స్కూల్ విద్యార్థినిల చేత 553 పోస్ట్ కార్డులు, కేంద్ర హోం మంత్రివర్యులు అమిత్ షా కు ఆర్డిటి పరిరక్షణ జేఏసీ సమితి సభ్యులు ఆధ్వర్యంలో వినతి రూపంలో లేఖలను రాయించారు. 23.07.2025న ఆర్డిటిని పరిరక్షించుకుందాం అనే నినాదంతో జిల్లా మొత్తం ఒక లక్ష పోస్ట్ కార్డులను వ్రాయాలనే తలంపుతో అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి మండలం నుంచి 1600 పోస్ట్ కార్డులను రాయించుటలో భాగంగా 1336పోస్ట్ కార్డులను బుధవారం ఆర్డిటికీ ఎఫ్.సి. ఆర్.ఏ ను పునరుద్ధరించాలని లెటర్ రూపకంగా కేంద్రానికి విజ్ఞప్తులు చేస్తు వ్రాయించడం జరిగింది. ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసి పేద ప్రజలను కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కరుట్లపల్లి రమణ, కరట్లపల్లి అక్కమ్మ , నారాయణపురం జయపురం సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ




ఆత్మకూరు, జూలై 23 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని బుధవారం రోజున ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు గ్రామంలోని భగత్ సింగ్ కాలనీ నందు సిసి రోడ్లను ప్రారంభోత్సవం అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. పాఠశాలను ఉద్దేశించి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి, విద్యార్థినిలు ఉన్నత విద్యను అభ్యసించి ప్రయోజకులగా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని అందుకు విద్యార్థినిలు ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని తల్లిదండ్రులకు, మరియు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కేజీబీవీ నందు విద్యార్థినిలకు క్రమశిక్షణతో పాటు ఉత్తమ విద్య బోధనను అందిస్తున్న టీచర్లను ఆమె ప్రశంసించారు. అదేవిధంగా పాఠశాల నందు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలకు చదువు, భోజనం, వసతి అన్ని సక్రమంగా ఉన్నాయా, లేదా అని వాటిపై ఆమె విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేజీబీవీ ప్రాంగణంలోని ఇంటర్మీడియట్ విద్యార్థినీలకు నూతనంగా నిర్మిస్తున్న బిల్డింగ్ పనులను పర్యవేక్షించారు

## పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించిన మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్



యాడికి, జూలై 23 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని బుగ్గ రోడ్డు నందు గల మోడల్ ప్రైమరీ స్కూల్ నంబర్ 4 పాఠశాల చుట్టూ, నివాసాలు ఉన్న ప్రజలు పాఠశాల చుట్టూ వారి ఇంటిలో ఏర్పడిన చెత్త చెదారాన్ని, పాత బట్టలు మూటలు, పాత పరుపులు అన్ని తెచ్చి పాఠశాల పరిసరాలలో వేయడం వలన చాలా దుర్గంధమైన వాసనతో పిల్లలు ఇబ్బంది పడుచున్నారని, పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో మందు బాబులకు కూడ అడ్డాగా మారిపోయిందని, ఈ విషయాన్ని స్థానిక మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ దృష్టికి తీసుకొని పోగా వారి ఆర్థిక సహాయంతో జెసిబితో పరిశుభ్రంగా చేయించడం జరిగింది. ఇప్పటికైనా ప్రజలు పాఠశాల చుట్టూ పరిశుభ్రతకు తోడ్పాటు అందించాలని పిల్లలు, ఉపాధ్యాయులు కోరుతున్నారు, ఈ సందర్భంగా దాతకు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు

## బదిలీపై వెళ్తున్న సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం



యాడికి, జూలై 23 (అనంత ప్రభ)
యాడికి మండల పరిధిలోని కమలపాడు గ్రామ సచివాలయంలో ఇటీవలే ప్రభుత్వ ఆదేశాల మేరకు బదిలీపై వెళ్తున్న సచివాలయ సిబ్బందికి టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. బదిలీపై వెళ్తున్న కే ఇంద్రజ ( మహిళా పోలీస్), పి దివ్యభారతి (ఇంజనీరింగ్ అసిస్టెంట్), ఎం విజయ వాణి (వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్), ఎస్ వినయ ప్రకాష్ రెడ్డి (డిజిటల్ అసిస్టెంట్), ఎస్ పి మౌలాలి (విలేజ్ సర్వేయర్) వీరిని పేరం బయపరెడ్డి, సర్పంచ్ కంబగిరి స్వామి, ఉపసర్పంచ్ గంగిరెడ్డి, తదితరులు శాలువాలు పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ బదిలీపై వెళుతున్న సచివాలయం సిబ్బంది దాదాపు ఐదు సంవత్సరాల పాటు విధి నిర్వహణలో మా గ్రామ పంచాయతీలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేశారని వారి సేవలను కొనియాడారు. అనంతరం బదిలీపై వెళ్తున్న వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో మాకు సహకరించిన నాయకులకు అధికారులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో రాజశేఖర్, మంగళ వెంకటరాముడు, ఎం కోటేశ్వర్ రెడ్డి, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బదిలీపై వెళుతున్న సచివాలయం సిబ్బందికి సన్మానం.



ఉరవకొండ , జూలై 23 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం లత్తవరం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సచివాలయం ఉద్యోగస్తులు బదిలీపై వెళుతున్న సందర్భంగా బుధవారం మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకుడు బోధపాటి గోవిందప్ప ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోధపాటి గోవిందప్ప మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారులకు వచ్చిన ఏడాదిలోనే తమ గ్రామంలో సమస్యల పరిష్కారానికి వారు ఎంతో కృషి చేశారన్నారు. బదిలీపై వచ్చిన గ్రామ సచివాలయం ఉద్యోగస్తులను గ్రామస్తులు పరిచయాలుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వార్డు మెంబర్లు, పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని



అనంతపురం, జూలై 23 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా బెళుగుప్ప మండలం నరసాపురం గ్రామానికి చెందిన బెళుగుప్ప మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకయషులు తల్లి గారైన టీడీపీ సీనియర్ నాయకురాలు పాలడుగు తిమ్మక్క స్వర్గస్థులయ్యారు.. విషయం తెలుసుకుని గ్రామానికి వెళ్లి ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, టీడీపీ నాయకులు..

## ఏపీలో అటవీశాఖలో 100 పోస్టులకు నోటిఫికేషన్

అమరావతి, జూలై 23 (అనంత ప్రభ)
అటవీశాఖలో 100 పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్సి) నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు కమిషన్ కార్యదర్శి రాజబాబు మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇందులో బ్యాక్ లాగ్ పోస్టులు 30 ఉండగా, కొత్తగా 70 పోస్టులు ఉన్నాయి. అభ్యర్థులు ఈ నెల 28 నుంచి ఆగస్టు 17 వరకు పోస్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కమిషన్ కల్పించింది. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహిస్తున్న రోజే ఈ పోస్టులకు కూడా స్క్రీనింగ్ పరీక్ష సెప్టెంబరు 7న నిర్వహించనున్నట్లు వెల్లడించింది.

AP 4PG 24 07 2025THURSDAYy qxp_Layout 1 24-07-2025 05:42 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com